www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 14 జనవరి 2024

వైఎస్ఆర్

'ప్రయివేట్ ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి'

కడప అర్బన్ : సంక్రాంతి పండుగ సందర్భంగా అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలపై రవాణా శాఖ అధికారులు దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ వద్ద సమావేశంలో నగర కార్యదర్శి ఓబులేసుతో కలిసి మాట్లాడుతూ జిల్లాలో ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రజల వద్ద అధిక ఛార్జీలు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రధానంగా విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు వంటి ఇతర ప్రాంతాల నుంచి పండుగకు ఇంటికి వచ్చే సరికి ట్రావెల్స్ ఛార్జీల మోతతో ప్రజలు బెంబేలు ఎత్తుపోతున్నరన్నారు. సాధారణంగా మామూలు రోజులలో కంటే అధికంగా రెండు రెట్లు ఛార్జీలు పెంచి నడుపుతున్నారని పేర్కొన్నారు. రవాణా శాఖ అధికారులు ట్రావెల్స్ యాజమాన్యాలతో ప్రతి సారి సమావేశం పెట్టి అధికంగా ఛార్జీలు వసూలు చేయవద్దు అని చెప్పిన వారిలో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు.

బద్వేల్‌లో నామాలు పెట్టుకుని చెయ్యెత్తి దండం పెడుతూ నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

పంగనామాలతో నిరసన

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 33వ రోజుకు చేరుకుంది. వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. పంగనామాలు పెట్టుకుని, సాష్టాంగ నమస్కారాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

- సాష్టాంగ నమస్కారాలుచేస్తూ.. కళ్లకు గంతలు కట్టుకుని, జగన్, సజ్జల, బొత్స మాస్కులతో ఆందోళన
- 'సజ్జల' చిత్ర పటంతో ఊరేగింపు
- 33వ రోజూ కొనసాగిన అంగన్వాడీల సమ్మె

జమ్మలమడుగు : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు మాయమాటలు చెప్పి తడి గుడ్డతో గొంతు కోశాడని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నెత్తిపై తెల్ల వస్త్రాలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 33 రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణం అన్నారు. (కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ బాధ్యులు వినయ్ కుమార్, కులాయమ్మ, నరసమ్మ పాలొ ్గన్నారు. **పోరుమామిళ్ల :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 33వ రోజున సమ్మె నిర్వహించారు. అంద్కేర్ సర్కిల్ వద్ద సజ్జల, బొత్స, జగన్ మోహన్ రెడ్డి వేషాలతో మాస్కులు ధరించి నిరసన తెలియజేశారు. చర్చలకు పిలిపించి జీతాలు పెంచకుండా వట్టి చేతులతో పంపుతావా అంటూ వేప మండలతో కొడుతూ నినాదాలు చేశారు. కార్యక్ర మంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. భైరవప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుర్రా చెన్నయ్య, మండల కార్యదర్శి ఈశ్వరయ్య, అంగన్వాడీ మండలకార్యదర్శి జ్యోతమ్మ సంయుక్తంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవి, మండలనాయకులు జ్యోతిమ్మ, రేణక, స్వాతి, విషయమ్మ, వాణి, స్వాతి, వాణి, ఫాతిమా, సుధా, రమాదేవి, మూడు మండలాల అంగన్వాడీలు 200 మంది పాల్గొన్నారు **మైదుకూరు :** అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం మైదుకూరు పట్టణంలోని స్థానిక సిడిపిఒ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు సాష్టాంగ నమస్కారంతో ప్రభుత్వంపై తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **కడప :** అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని చర్చలకు పిలిచి సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపులకు దిగడం ఏమిటని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ మండిపడ్డారు. శనివారం నాటికి అంగన్వాడీల సమ్మె 33వ రోజుకు చేరుకుంది. కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బి. మనోహర్ మాట్లాడుతూ గత ముప్పై మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ఐదు సార్లు చర్చలకు నాయకత్వాన్ని పిలిచి 'వేతనాలు పెంచం, మీరు డ్యూటీలో జాయిన్ కావాలి, లేకపోతే ప్రత్యామ్నాయం చూసుకో వాల్సి వస్తుంది' అని సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపు ధోరణి సరికాదన్నారు. అంగన్వాడీ పోరాటానికే యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు సంఘీభావం తెలిపారు. కార్యక్ర మంలో సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు పి చంద్రారెడ్డి, పి వెంకటసుబ్బయ్య అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా,నగర ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి, ఎంపీ అంజనీ దేవి నాయకురాలు దీప సావిత్రి, అంగన్వాడీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక బద్వేలు సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరి ంచాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 33వ రోజు శనివారం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా చర్చల పేరుతో అవమానానికి గురి చేయడాన్ని నిరసిస్తూ పంగనామాలతో నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ చర్చల పేరుతో అంగన్వాడీలను అవమానించడం తగదని, అంగన్వాడీల సమ్మెకు లబ్ధిదారులు, ప్రజలు, సంఘాలు, రాజకీయ పక్షాల మద్దతు ఉందని, సమ్మె భవిష్యత్తులో మరింత ఉధృతం అవుతుందని చెప్పారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలు అంగీకరించి,నిర్బంధ చర్యలు విడనాడి ముఖ్యమంత్రి గారి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, పట్టణ కో కన్వీనర్ పి.సి కొండయ్య, పట్టణ నాయకులు రాజగోపాల్, సగిలి రాయప్ప, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని, ఉపాధ్యక్షులు షేక్ ఆదిల్, వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు పాదిలి కదిరయ్య, యూనియన్ గౌరవాధ్యక్షులు సుభాషిని, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఆర్ హుస్సేనమ్మ, నాయకురాలు జయప్రద, రాధమ్మ,సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ, కృష్ణవేణి, ప్రవీణ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** ఎస్మాచట్టం తీసుకొచ్చి పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించడం తగదని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 33రోజులుగా అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా శివాలయం సర్కిల్ వరకు చేరుకొని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి దిష్టిబొమ్మను పాదరక్షలతో సత్కరించారు. ఇప్పటికైనా ఎస్మాచట్టాన్ని రద్దు చేసి అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు మద్దతుగా అందోళనలు కొనసాగి స్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి పద్మ విజయ సువార్తమ్మ మద్దతుగా వ్యవసాయకార్మిక సంఘ జిల్లా కార్యదర్శి అన్వేష్ సిఐటియు పట్టణ కార్యదర్శి విజయకుమార్ మహిళాసంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో సజ్జల, బొత్స, జగన్ మాస్కులతో అంగన్వాడీల నిరసన

కడప నగరంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు, యుటిఎఫ్ నాయకులు

పట్టణం పల్లెబాట పట్టింది. తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి. ఇటువంటి ప్రాకృతిక, సాంస్కృతిక పండుగను ఇంటిల్లిపాదీ జరుపుకోనుండడంతో పట్టణాలు, నగరాలనే తేడా లేకుండా ఖాళీ కావడం పరిపాటి. దేశంలోని ప్రధాన పట్టణాలు, నగర ప్రజానీకం గ్రామ సీమలకు పరుగుపెడుతోంది. ఆంధ్రుల అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఎన్నో ప్రాకృతిక మార్పులతో కూడిన పర్వదినం తరాల తరబడి సంప్రదాయంగా వస్తోంది. నవంబర్, డిసెంబర్ నెలల నుంచే ప్రజానీకం బస్సులు, రైళ్లు, విమాన రిజర్వేషన్లు చేసుకోవడం తెలిసిందే.

పల్లెబాట

- నేటి నుంచి సం'క్రాంతి'!
- 550 ఆర్టీసీ బస్సుల కేటాయింపు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో సంక్రాంతి లక్ష్మీ పరుగులు పెడుతోంది. ఉమ్మడి జిల్లాలోని 4,444 గ్రామ సీమలకు నిండుదనాన్ని చేకూర్చింది. తెలుగింట పెద్ద పండుగ కావడంతో దేశంలోని పలు పట్టణాలు, నగరాలు ఖాళీ అవుతున్నా యి. ఈనెల 11 నుంచి పాఠశాలలు సెలవులు ప్రకటించడంతో పట్టణాలు, నగరాల్లోని ఉంటున్న గ్రామీణుల పిల్లలు, ఆత్మీయులు క్రమంగా పల్లెబాట పట్టారు. దేశంలోని ప్రధాన నగరాలైన చెన్నయ్, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్ లాంటి ప్రధాన నగరాల నుంచి పలువురు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. జిల్లా కేంద్రాల్లో ఉంటున్న ఉద్యోగులకు రెండవ శనివారం కూడా కలిసి రావడంతో గ్రామాలకు బయల్దేరారు. దేశంలోని ప్రధాన నగరాల్లో గ్రామీణుల పిల్లలు సాఫ్ట్‌వేర్లు, ఇంజినీర్, కాంట్రాక్టర్లు, వ్యాపారులు, వివిధ రకాల ఉద్యోగాల్లో ఉంటున్నారు. అందరికీ సంక్రాంతి ప్రధాన పండుగ కావడంతో బస్సులు, రైళ్లు, ఇతర ప్రయివేటు వాహనాలన్నీ రద్దీగా మారాయి. జిల్లాలో జూన్ నుంచి జనవరి వరకు వర్షాభావం కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా రైతన్నలు ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా కనిపిస్తోంది.

జిల్లా ప్రజారవాణా సంస్థ (ఆర్టీసీ) సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 500 సర్వీసులను నడుపుతోంది. ఈ నెల నుంచి 17వ తేదీ వరకు ఆర్టీసీ రాకపోకల షెడ్యూల్‌ను ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ ప్రకటించారు. అయితే ఈదఫా ఛార్జీల పెంపు లేకపోవడం ఊరటను కలిగిస్తోంది. 550 బస్సులతో సంక్రాంతి పండుగకు రావడానికి ఉద్దేశించిన ప్రణాళికకు రూపకల్పన చేశారు. ఇందులో 190 సూపర్‌లగ్జరీ, 05 ఇంద్రా, 35 అల్ట్రా డీలక్స్, 10 ఎక్స్‌ప్రెస్ బస్సులను సాధారణ ఛార్జీలతోనే నడు పుతున్నాం. ఇందులోని 90 బస్సులు హైదరాబాద్, 80 బెంగళూరు, 30 విజయవాడ, 10 చెన్నయ్, 30 ఇతర బస్సు సర్వీసులను నడుపుతున్నారు. ఆన్‌లైన్ డిమాండ్ ఆధారంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వీటితోపాటు తిరుపతి, నెల్లూరు, కర్నూలు వంటి అంతర్ జిల్లాలకు అదనపు సర్వీసులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

శిల్పారామంలో ముగ్గుల పోటీలు

కడప అర్బన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శిల్పారామంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. 52 మంది ఈ పోటీల్లో పాల్గొనగా ముగ్గురికి బహు మతులు, మరో ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు అతిథులు అందజేశారు. మొదటి బహుమతి కల్పన, రెండవ బహుమతి సుమలత, మూడవ బహుమతి అరుణ కుమారి అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు కళ్యాణి, సుప్రజా, సునీత అందుకున్నారు. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి మునిరాజ్, పి. శివ ప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు.

విగ్రహాల ఏర్పాటుకు కృషి

కడప అర్బన్ : ప్రథమ స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అపర దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలను నగరంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం కడపకు వచ్చిన ఆయన్ను నగర ప్రముఖులు బైరెడ్డి రామకృష్ణారెడ్డి, దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి పద్మప్రియ చంద్రారెడ్డి, లోక్‌సత్తా నాయకులు దేవర శ్రీకృష్ణ, ఏపీ దళితమిత్ర సంఘం నాయకులు కె.రామాంజనేయులు, ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గజ్జ పూజ మహోత్సవం

కలసపాడు : మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత, ఎస్.భజన పుల్లయ్య ధ్వర్యంలో, సర్పంచ్ కొండా, రమణమ్మ సారథ్యంలో 30 మంది మహిళా కోలాట సంఘ సభ్యులచే గజ్జ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్. భజన పుల్లయ్య మాట్లాడుతూ రాయలసీమ జానపద సంప్రదాయాలకు అతీతంగా, కోలాటాలను అనేక గ్రామాలలో నేర్పిస్తున్నామని ఆయన అన్నారు. కోలాటాలు వేయటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ స్తులందరూ సంక్రాంతి పండుగ మూడు రోజులూ సంతోషంగా నిర్వహి ంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువతీ యువకులు కోలాట బృంద సభ్యులు పాల్గొన్నారు.

చెన్నూరులో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-చెన్నూరు

మండల కేంద్రమైన చెన్నూరు యూత్ లాఫింగ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో చెన్నూరు పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో శనివారం ఉదయం 9 గంటలకు చెన్నూరు పార్కులో వాలీబాల్ పోటీలను నిర్వాహ కులు అద్దంకి విశ్వనాథ్. ఓ నాగార్జున రాజు. ఎ. మహేష్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఉత్సాహ వంతులు, యువకులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కే, 5000. రెండవ బహుమతి రూ. 3000 అందజేస్తారు. 14 భోగి పండుగను పురస్కరించుకొని స్థానిక శివాలయంలో చిన్నపిల్లలకు భోగి పండ్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు స్లో సైక్లింగ్ రేస్ పోటీలు ఏర్పాటు చేశారు. 6 గంట లకు లెమన్ స్పూన్ గేమ్ పోటీలు అలాగే సాయంత్రం ఏడు గంటలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు ఏర్పాటు చేశారు. 15న వివిధ ఆటల పోటీలు ఉట్టి కొట్టే కార్యక్రమం శివాలయంలో నిర్వహిస్తున్నారు. 16న మకర సంక్రాంతి పురస్కరించుకొని శివాలయం వీధి నుంచి మహిళలచే గొబ్బెమ్మ అమ్మవార్లను పెన్నా నది వరకు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

యోగి వేమన విగ్రహావిష్కరణ

కడప : నగరంలోని రాజీవ్ మార్గ్‌లో రెడ్డి సేవా సమితి ఏర్పాటు చేసిన యోగి వేమన విగ్రహాన్ని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్డి సేవాసమితి అధ్యక్షులు డా.కె. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, కోశాధికారి ఆదినారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎల్. మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేమన విగ్రహావిష్కణ కార్యక్రమంలో ఎంపీ, డిప్యూటీ సిఎం, ఎమ్మెల్సీ

మహిళా మార్టులను ఆదరించాలి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల



వైఎస్ఆర్ మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చేయూత మహిళ మార్ట్‌ను ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, కలెక్టర్ విజయ రామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి సాధన కోసం డ్వాక్రా సంఘాల మహిళలే యజమానులుగా ఏర్పాటైన చేయూత మహిళా మార్టులు మంచి ఆదరణ పొందాలని ఆకాక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులను తక్కువ ధరకే అందించడమే కార్యక్రమం ఉద్దేశం అన్నారు. మహిళల అభివృద్ధి ఈ ప్రభుత్వ సంక్షేమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణ , బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి , జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్ , తహశీల్దార్ గంగయ్య, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధికారులు , మహిళలు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అట్లూరు

మండలంలోని చెండువాయి, మద్దూరు అక్కిరెడ్డిగారిపల్లె, చెర్లోపల్లి, ఎల్లుగారిపల్లె వాసుల కోసం జడ్‌పిటిసి అందూరి నరసమ్మ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సుధా శనివారం ప్రారంభించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బత్తల పెంచలయ్య సతీమణి రమణమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ రొండా మాధవరెడ్డి, సర్పంచి ఎల్లమ్మ, ఎస్ఐ కె.సి. రాజు, వైసిపి నాయకులు పెంచల్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, రమణయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

అంగన్'వేడి'

ప్రజాదృష్టి

అంగన్వాడీ ఉద్యమం వేడెక్కుతోంది. కడప, అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ల ఎదుట గతంలో ఎన్నడూ లేని విధంగా సడలని పట్టుదలతో ఉద్య మాన్ని పతాకస్థాయికి చేరుకుంది. 33 రోజులుగా కొత్త సంవత్సరం, సక్రాంతి వంటి పండుగలను సైతం లెక్కచేయకుండా ఉద్యమం రోజురోజుకూ కొత్తశిఖరాలకు చేరుకుంటోంది. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నారనే కనికరం లేకుండా ఎస్మాస్త్రాలను ప్రయోగించినా పట్టువదలని పోరాటం అనన్య సామాన్యమని చెప్పాలి. ఇటువంటి గట్టి పట్టుదలకు పోరాడితేనే ప్రభుత్వాలు కళ్లు తెరిచే అవకాశం ఉందని చెప్పవచ్చు. లేకపోతే భవిష్యత్ పోరాటాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట భయపడి లొంగిపోతే భవిష్యత్ పోరాటాలు చేయడానికి అవకాశం ఉండదనే సంగతిని గుర్తెరగాల్సి ఉంది. పోరాట నాయకత్వాలు సైతం పట్టువదలని పోరుబాటను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంగన్వాడీలు పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కోరుతున్న న్యాయమైన డిమాండ్లను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మినీ అంగన్వాడీల అప్‌గ్రేడేషన్ నుంచి సమాన పనికి సమాన వేతనం, అంగన్వాడీ సెంటర్ల అద్దె చెల్లింపులు వంటి న్యాయమైన డిమాండ్లను విస్మరించలేనివి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వంటి డిమాండ్లను సానుకూల దృక్పథంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి సహజ న్యాయ సూత్రాలను సానుకూల దృక్పథంతో పరిశీలన చేయకుండా, అణచివేత ధోరణికి ఎంచుకోవడం, ఎస్మాస్త్రం వంటి ప్రయోగాలు చేయడం, నోటీసులు ఇవ్వడం, విధుల్లో చేరాలని హుకూంలు జారీచేయడం నియంతృత్వానికి నిదర్శనం. ఇటువంటి పెత్తందారీ పోకడలను డౌన్ ట్రెండ్‌పై ప్రయోగించాలనుకోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. అంగన్వాడీలు, ఆశాలేమీ గొంతెమ్మ కోర్కెలను కోరడం లేదు. పొరుగు రాష్ట్రం తెలంగాణ కంటే రూ.వెయ్యి అధికంగా చెల్లిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరడం మినహా మరేమీ లేదు. సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇటువంటి అహంకార పూరిత ధోరణి ప్రదర్శిస్తున్న ప్రభుత్వం సాధారణ రోజుల్లో ఎటువంటి నియంతృత్వ ధోరణిని ప్రదర్శించేదో అర్థం చేసుకోవాల్సి ఉంది. అంగన్వాడీల ఆందోళన కారణంగా తల్లీబిడ్డల ఆరోగ్యం దగ్గర నుంచి అన్ని రకాల సేవలు నిలిచిపోవ డంతో సమాజం అతలా కుతలమవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పట్టువిడుపుల ధోరణిని ప్రదర్శించాల్సిన అవసరం ఉరుముతోంది. లేనిపక్షంలో సంక్షేమ పథకాల పేరుతో ఇంతకాలం చేసిన శ్రమ వృథాగా మారిపోయే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ప్రభుత్వ సంక్షేమ వ్యయంపై ఎక్కుపెట్టిన బాణాలు సైతం తగిలే అవకాశం ఉందని గ్రహించాల్సిన అవసరం ఉంది. పట్టువిడుపుల ధోరణితో సమయానికి తగిన విధంగా ప్రాప్తకాలజ్ఞతను ప్రదర్శించకుండా అహంకారాన్ని ప్రదర్శిస్తే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందనే వాస్తవాన్ని గ్రహించాలి.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బిసిల సమస్యల పరిష్కారానికి కృషి

దూదేకుల, నూర్‌బాష్ కార్పొరేషన్ చైర్మన్ రసూల్‌సాహెబ్

చైర్మన్ ఓతూరి రసూల్ సాహెబ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

చైర్మన్‌కు బొకే అందజేస్తున్న నూరీపర్వీన్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బిసి, దూదేకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దూదేకుల, నూర్‌బాష్ కార్పొరేషన్ చైర్మన్ ఓతూరి రసూల్ సాహెబ్ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని ఐఎంఎ హాలులో బిసి సంక్షేమ సంఘం, దూదేకుల భవన కమిటీ సంయుక్తంగా సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు, దూదేకులకు ఎల్లవేలా అందు బాటులో ఉంటానని చెప్పారు. ప్రముఖ సంఘ సేవ కులు డాక్టర్ నూరీపర్వీన్ మాట్లాడుతూ బడుగుల, దూదే కుల పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అప్పుడే ఉన్నత స్థానాల్ని చేరుకునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యతోపాటు పోరాట, నాయకత్వ లక్షణాల్ని అలవరుచుకోవాలన్నారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి మాట్లాడుతూ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్ బిసి భవన్ నిర్మాణ సమస్యను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. విద్యావేత్త నాగూర్ మాట్లాడుతూ దూదేకులు విద్యను ఆలంబన చేసుకుని ఎదగాలన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీల్లో గెలుపోట ములను ప్రభావితం చేయగలిగే జనసాంద్రతను కలిగి ఉన్నారన్నారు. ఒక్కో అసెంబ్లీ పరిధిలో సుమారు 20 వేల మంది జనాభా ఉన్నారని తెలిపారు.

డిప్యూటీ సిఎం గైర్హాజరీపై మండిపాటు

దూదేకుల, నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్ ఓతూరి రసూల్ సన్మాన కార్యక్రమానికి డిప్యూటీ సిఎం, మేయర్, కమలాపురం ఎమ్మెల్యే హాజరవుతామని హామీనిచ్చి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఇది బిసిలను, దూదేకులను అవమానించడమేననే అసహనం వ్యక్త మైంది. హామీనివ్వని పక్షంలో తమదైన పద్ధతిలో సకాలంలో కార్యక్రమాన్ని సకాలంలో నిర్వహించుకునేవారని ప్రస్తావన చేసుకోవడం గమనార్హం. కడప నగరంలోని ఓ సామాజికవర్గ కార్యక్రమానికి హాజరై, తమను నిర్లక్ష్యం చేయడమేమిటని ప్రశ్నించారు. బిసి సంఘం, దూదేకుల సంఘం నాయకులు శాలువాలను కప్పి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం జిల్లా సలహాదారులు ఆయిల్‌మిల్ ఓబులేసు, టీచర్ అజ్మతుల్లా, బిసి సంఘం నాయకులు గోవిందునాగరాజు, కళ్యా సుధాకర్, బిసి సంక్షేమ సంఘం నాయకులు, దూదేకుల భవన కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత, ఆరోగ్య కల్గుతుందని సంఘసేవకులు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. దర్గా ధ్వజారోహణంలో పాల్గొని దర్గాస్వామి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతు రవీంద్రనగర్ హుజ్రా మసీదు,దర్గా రెండు ఒకే కాలానికి చెందినవన్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి మాట్లాడుతు ఈ నెల 25న గంధోత్సవం ప్రారంభమయ్యి, ఊరుసు ఉత్సవాలు, 26న రాత్రి అన్నదానం, 27న ఫాతెహా కార్యక్రమంతో ముగిస్తాయన్నారు. అనంతరం సలావుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా, హ్యూమన్ రైట్స్ షా మహమ్మద్, మాజీ కార్పొరేటర్ అల్తాఫ్, ఖాజా, ఆయూబ్ ఖాన్, ఖూన్ కా రిస్తా తారిక్ అలీ,దర్గా ప్రతినిధులు సునార్ కరీముల్లా, అలీం బాష,అక్బర్ బుఖారీ,పర్వేజ్, ఆర్గనైజర్ నాసిర్(బాబు భాయ్), కూల్ డ్రింక్ నాసిర్,నాయబ్ రసూల్, భక్తులు పాల్గొన్నారు.



దర్గా పెద్దలతో సలావుద్దీన్

కేక్ కట్ చేస్తున్న పుత్తా లక్ష్మిరెడ్డి, అభిమానులు

ఘనంగా పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - వల్లూరు

టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు వల్లూరు గంగాయపల్లి వద్ద అక్షింతల ఒబాయపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పుత్త లక్ష్మిరెడ్డికి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ లక్ష్మిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్‌రెడ్డి , మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, టిడిపి బూత్ ఇన్‌ఛార్జి మామిళ్ల చెన్నారెడ్డి, దర్శ వెంకట సుబ్బరాయుడు, ఎల్లారెడ్డి, ఓబులేసు, సర్దార్ హుస్సేన్, క్రీడాకారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌస్‌పీర్‌కు సత్కారం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా పర్సనల్ సెక్రెటరీ షేక్. గౌస్ పీర్ మైనారిటీ సంక్షేమ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ బాషా చేతుల మీదుగా రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్ల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, సిఇడిఎం రాష్ట్ర డైరెక్టర్ మస్తాన్ వలీ కడప క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ మైనారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆణిముత్యం షేక్. గౌస్ పీర్ అన్నారు. కార్యక్రమంలో రూట రాష్ట్ర నాయకులు ముహమ్మద్ అయూబ్, హాజి హకీం సాహేబ్, సయ్యద్ సిరాజుద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకిర్ హుసేన్ పాల్గొన్నారు

గౌస్‌పీర్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ సిఎం

సమాజ సేవలో అక్షర ట్యూషన్ సెంటర్

ప్రజాశక్తి - మైదుకూరు

హియరింగ్ మిషన్ అందజేస్తున్న విజయ్‌కుమార్

స్థానిక బద్వేల్ రోడ్డులో ఉన్న శాంతినికేతన్ స్కూల్ ఎదురుగా అక్షర ట్యూషన్ సెంటర్ డైరెక్టర్ దేవగుడి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో హియర్ రింగ్ మిషన్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలం టేకూరుపేట విచారణ ప్రాంత గురువులైన రెవరెండ్ పాస్టర్ మూరతోటి అనిల్ ఫాదర్‌చే అదే గ్రామంలో ఉన్న చెవిటి వ్యక్తికి సహాయం చేయాలని సేవాభావంతో ప్రసాద్‌కు చెవిటి మిషన్ కావాలని కోరగా.. మైదుకూరుకు చెందిన దేవగుడి విజయ్ కుమార్ అందజేశారు. అనేక కార్యక్రమాల ద్వారా సమాజ సేవలో తనకు తోచినంతలో అన్నదాన కార్యక్ర మాలు, పేద పిల్లలకు పుస్తకాల వితరణ వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

16న వెదురూరులో బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని వెదురూరు పార్వతీదేవి సమేత సంగమేశ్వర దేవస్థాన ఆవరణలో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. విజేతగా నిలిచిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతిగా రూ.1,00,116, రెండవ బహుమతిగా రూ.70,116, 3వ బహుమతిగా రూ.40,116, నాలుగో బహుమతిగా రూ.20116, 5వ బహుమతిగా రూ.10,116 అందజేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నరహరిపురంలో..

మండల పరిధిలోని నరహరిపురం గ్రామంలో మంగళవారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. మకర సంక్రాంతి మహోత్సవంలో భాగంగా జాతీయస్థాయి సీనియర్ వృషభరాశి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.1,10,116, ద్వితీయ బహుమతిగా రూ.75,016, తృతీయ బహుమతిగా రూ.40,016, నాల్గవ బహుమతిగా రూ.20,016, ఐదో బహుమతిగా రూ.10,016 అందజేయనున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



లక్ష్మీచెన్నకేశవస్వామి, చైర్మన్ నిరంజన్‌రెడ్డి

రేపు చియ్యపాడులో కల్యాణోత్సవం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలోని జనమేజయ మహారాజుచే ప్రతిష్టించబడిన పురాతన దేవాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ఎంపిటిసి శ్రీయపురెడ్డి బాల నరసింహారెడ్డి కుటుంబ సభ్యులచే శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త మండలి చైర్మన్ మహానంది గారి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుమ పండుగ సందర్భంగా సోమవారం పార్వేట మహోత్సవం, కోలాటం నిర్వహిస్తున్నామన్నారు. స్వామి వారు మండల పరిధిలోని బసిరెడ్డిపల్లె, రేపల్లె, సిద్ధారెడ్డిపల్లె, సోమాపురం, నెర్రవాడ, గుంతచియ్యపాడులో గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కాగలరని తెలిపారు. దేవస్థాన అర్చకులు భూమరాజు సుదర్శనాచార్యులు, ఇఒ శ్రీఫణి సుజయశీల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

పోటాపోటీగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మునిసిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మునిసిపాల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంప్రదాయాలను కాపాడాలన్నారు. సంక్రాంతి పండుగలకు ప్రతి ఏటా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు కోడి రమణ, లక్ష్మీ భార్గవి, లక్ష్మీప్రసన్న, గుల్జార్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైసిపి నాయకులు చంద్రమౌళి, డేనియల్, ప్రదీప్‌రెడ్డి, రవి, జెఎన్‌టియూ రవి పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వరప్రసాద్

క్రైం కార్నర్

నగదు స్వాధీనం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు శనివారం తెల్లవారుజామున మండల పరిధిలోని కనంపల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా రూ.14,99,000 నగదు పట్టుబడినట్లు ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు. తనిఖీల్లో భాగంగా బెంగళూరు నుండి ప్రొద్దుటూరుకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న బెంగళూరు సిటీకి చెందిన గంజికుంట సుధాకర్ వద్ద రూ.14,99,000 డబ్బుకు సరిపడు సరైన ఆధారాలు చూపించకపోవడంతో నదడును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం పట్టుబడిన డబ్బులను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ తిరుపతి వారికి అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

20 మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని బక్కన్నగారిపల్లె గ్రామ తాండలో 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. శనివారం తాండలో తనిఖీలు చేస్తుండగా ఇస్లావత్ గణేష్ నాయక్ అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న విషయం బయటి పడింది. దీంతో ఇస్లావత్ గణేష్ నాయక్‌ను అదుపులోకి తీసుకొనడంతోపాటు 20 మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పల్లెల్లో సందడే సందడి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది. మూడు రోజుల సంబరం ఆదివారం భోగి వేడుకలతో ప్రారంభం కానుంది. సోమ వారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగ నిర్వహించుకోనున్నారు. పండుగను సొంత ఊళ్లలో జరుపుకోవడానికి జనం పట్టణాలు వదిలి, కుటుంబాలతో పల్లెలకు చేరు కుంటున్నారు. రెండు రోజులుగా పట్టణాల నుంచి కుటుంబ సభ్యుల రాకతో ప్రతి ఇల్లు సందడిగా మారింది. పిండివంటల ఘుమఘుమలు.. ఇంటి ముందు అందమైన రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. బస వ్వన్నలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేకశోభను సంతరించుకుంటున్నాయి. ఉత్తరాయన పుణ్య కాలంలో మార్గశిర పుష్యమాసాల్లో సంక్రాంతి వస్తుంది. సూర్యుడు ఒక్కో మాసంలో ఒక్కో రాశిలోకి మారుతూ మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. అలా సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం లేదా మకర సంక్రాంతిగా చెప్పుకుంటారు. సంక్రాంతి ఎన్నెన్నో సంప్ర దా యాలతో ముడిపడి ఉంది. ఆధునిక పోకడలతో పండుగలో కొంత కళ తగ్గిపోతున్నా, రంగవల్లులు తీర్చిదిద్దడంలో మహిళలు మాత్రం పోటీ పడు తూనే ఉన్నారు. చిన్నారులు పంత గులతో సం దడి చేస్తున్నారు. సంక్రాంతిలో భాగం గా ఇళ్ల ముందు వేసే ముగ్గుల్లో గొబ్బెమ్మలు ముఖ్య మై నవి. ఆవుపేడతో ముద్దలు చేసి ముగ్గుల మధ్యన పెట్టి పసుపు, కుంకుమ అద్ది పిండితో ముగ్గులు వేసి ఏర్పాటు చేస్తారు. ఈ గొబ్బెమ్మను గౌరిదేవిగా భావిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో ఆటాపాటలతో సంబరాలు జరుపుకుం టారు. పసుపు, కుంకుమ పెసరపప్పు, శనిగలు, మరమరాలు (పెలాల), అటుకులు మొదలైన వాటితో పూజలు చేసి పంచుకుంటారు. భోగితో సంక్రాంతిని స్వాగతిస్తారు. ప్రతి ఇంటి ముందు భోగిమంటలు వేస్తారు. పల్లె ల్లో భోగి మంటల సంప్రదాయం ఇంకా ఉన్నా పట్టణాల్లో మాత్రం కనుమరుగైపోయింది. భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆ మంటలతో కాగిన నీళ్లతో స్నానం చేస్తారు. ఈ స్నానాలతో దుష్ట శక్తు లు తొలగిపోయి సంతోషంగా ఉంటారని భావిస్తారు.

భోగి పండ్లతో చిన్నారులకు ఆశీర్వాదం

భోగిపండ్లు అంటే రేగు పండ్లు. సూర్యుడి రూపం రంగు పేరు కలిగిన రేగుపండ్లతో నాణేలు కలిపి పిల్లలపై పోసి ఆశీర్వదిస్తారు. పిల్లలు కూడా ఎంతో సంబరంగా వేడుకలో పాల్గొంటారు. సాయంత్రం వేళ మహిళలు బొమ్మలకొలువు నిర్వహిస్తారు.

నోరూరించే ఘుమఘుమలు

సంక్రాంతి అంటేనే ముందుగా అందరికీ గుర్తొచ్చేది పిండివంటలు. నోరూరించే ఘుమఘుమలు స్వాగతం పలుకుతాయి. ప్రతి ఇంటా పలురకాల పిండి వంటలను తయారు చేస్తారు. చిన్నా పెద్ద ఎంతో ఇష్టంగా తింటారు. కనుమ రోజున నాటుకోళ్లు, గారెలు ప్రధాన వంటలుగా చేస్తారు.

92 మందికి ఇంటి పట్టాలు పంపిణీ

ఇంటి పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మండలంలోని గూడంచెరువు గ్రామంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి 92 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిస్థలం లేని ప్రతి పేదవాడికి ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నా సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంటి స్థలంతోపాటు గృహాన్ని నిర్మించి ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పేదల ఇళ్ల స్థలాలను కాజేసి పేదల ఉసురుపోసుకున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పారదర్శకంగా పేదలకు అందరికీ ఇంటిస్థలాలు అందించాలనే సంకల్పంతో సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి పేదవారికి ఇంటి స్థలాన్ని మంజూరు చేశారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పేదల పక్షపాతి అయిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పి.నాగేశ్వర్‌రెడ్డి, యువ నాయకులు పొన్నతోట సంజీవరాయుడు, డిప్యూటీ తహశీల్దార్ వేణు, విఆర్ఒ సిద్దయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం జగన్ కృషి

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కుమ్మరికొట్టాల గ్రామంలో శనివారం ఆయన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు మైదుకూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎపిఐఐసి దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్దక్, బి.కొత్తపల్లె సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ, వైసిపి జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి, గ్రామపంచాయతీ వైసిపి నాయకులు తిప్పాయిపల్లి గ్రామానికి ఇచ్చిన గంగిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, తవ్వా ఓబుల్‌రెడ్డి (డీలర్), జంపన గంగిరెడ్డి, కుమ్మరి కొట్టాల గ్రామానికి చెందిన గాజులపల్లి రామసుబ్బారెడ్డి, బీరం వెంకట్ రెడ్డి, గంగ దేవరశేఖర్, ఈశ్వరయ్య, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరసింహారావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

అండగా ఉంటా.. ఆదరించండి : భూపేష్‌రెడ్డి

టిడిపిలో చేరినవారితో భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దముడియం

అండగా ఉంటాను.. ఆదరించండి అని జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. మండ లంలోని ఉలవపల్లె, కొత్తపల్లి గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఈ సంద ర్భంగా భూపేష్‌రెడ్డి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి సమక్షంలో ఉలవపల్లె, కొత్తపల్లె గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు పార్టీలో చేరాయి. చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ముడి యం వెంకట సుధాకర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, దేవరశెట్టి రాముడు, మహేంద్ర, రామసుబ్బారెడ్డి, పాణ్యం లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సురేష్‌కుమార్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, ధనిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, విల్సన్, దివాకర్, సునీల్, తది తరులు పార్టీలో చేరారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికుల్లా పనిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో 30 కుటుంబాలు చేరిక

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని గూడెం చెరువు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు శనివారం సాయంత్రం టిడిపిలో చేరాయి. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీలో చేరిన వారు పాత కుంట శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బాలిరెడ్డి, రామచంద్రా రెడ్డి, సుభాన్, మురళి, ఎలక్ట్రిషన్ సూరి రాయల్, నాగేంద్ర, నరేంద్ర, సాయి, మా బాషా, శివప్రసాద్, చెక్క వెంకటేష్, వేంపలాకుల బ్రదర్స్ బాలరాజు, నాగరాజు, శంకం, చెక్క ప్రసాద్, రాజశేఖం, పి ఏసన్న ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు. బాలు, ఖాదర్, సాయి, దస్తగిరి, రామారెడ్డి, నాగేంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు సింగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి. రాయల్ కిరణ్. పొన్నతోట శ్రీనివాసులు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎర్రగుంట్ల : ఆర్‌టిపిపి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రానున్న టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. కలమల్ల పంచాయతీలోని ఆర్‌టిపిపిలో శనివారం ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా గ్రామానికి విచ్చేసిన భూపేష్‌రెడ్డికి ఆర్‌టిపిపి యూనియన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక యూనియన్ నాయకులు, యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను పొందుపరిచిన కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ అబద్ధపు హామీలిచ్చి మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. స్థానిక నాయకులు ఆర్‌టిపిపి ద్వారా సొంత ఆదాయం పెంచుకోవడానికి ఇచ్చిన ప్రాధాన్యత సమస్యల పరిష్కారంలో చూపకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల ఇన్‌ఛార్జి దేవగుడి జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పార్టీ బాధ్యులు మోహన్‌రెడ్డి, జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ జగదీష్, తెలుగు నాడు యూనియన్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వీరారెడ్డి, రమణయ్య, మనోహర్, పులి సుధాకర్‌రెడ్డి, మల్లేష్, రంగ నాయకులు, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఊకదంపుడు ఉపన్యాసాలు కాకుండా చేతల్లో చూపించే మంచి ప్రజాప్రతినిధిని రాబోయే ఎన్నికల్లో ఎన్నుకోవాలని ప్రజాపక్షం అధ్యక్షుడు పుత్తా లక్ష్మిరెడ్డి అన్నారు. ఆ మేరకు స్థానిక ప్రజాపక్షం కార్యాలయంలో శనివారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరునికి ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఈ ఆయుధంలో చెడును రూపుమాపి మంచిని పెంపొందించే అవకాశం ఉందన్నారు. ఓటును సమాజం ఎంత బాగా సద్వినియోగం చేసుకుటుందో సామాజాభివృద్ధి అంతబాగా ఉంటుందన్నారు. విలువైన ఓటును డబ్బుకు అమ్ముకోవడం అంటే మన మన పిల్లల భవిష్యత్తును తాకట్టు పెట్టడం లాంటిదే అన్నారు. ఉచిత పథకాలకు ఆకర్షితులు కావద్దన్నారు. మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే రాజోలి, సిద్దేశ్వరం ప్రాజెక్టులను 75 ఏళ్లుగా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. 2008లో రూ.150కోట్ల అంచనాలతో ప్రారంభమైన రాజోలి ప్రాజెక్ట్ అతీగతీ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మన నీటి అవసరాలను తీర్చే శ్రీశైలం ప్రాజెక్ట్‌పై 1996లో జిఒనెం 69 విడుదలైందన్నారు. నీటి మట్టం 854 అడుగులు ఉండాల్సిందాన్ని 834 అడుగులకు కుదించేశారన్నారు. దీంతో 840 అడుగుల ఎత్తున్న పోతిరెడ్డిపాడు రిజర్వాయర్ నిర్వీర్యమైపోయిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, కార్యదర్శి మునిసుబ్బారెడ్డి, సభ్యురాలు ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డు విలువను పెంచిన ప్రభుత్వం

ప్రొద్దుటూరు : పేదప్రజల ప్రయోజనార్థం జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు విలువను రూ.5లక్షల నుండి రూ.25లక్షలు పెంచిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో శనివారం కొత్త డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 3,257 వ్యాధులకు ఈ కార్డు చూపిస్తే ఉచిత వైద్యసేవలు అందిస్తారన్నారు. చికిత్స తీసుకున్న అనంతరం రోగి ఆర్థిక అవసరాలకు ఆరోగ్య ఆసరా పథకం కింద నగదును కూడా అందించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య యాప్‌ని మెబైల్‌లో డౌన్లోడ్ చేసుకొని తద్వారా మొత్త వివరాలను తెలుసు కోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైద్యులు శివప్రసాదరెడ్డి, హిమబిందు, ఆరోగ్య బోధకుడు వెంకటేశ్వర్లు, సిఇఒ సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కార్డును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ సుధీర్‌రెడ్డి

ఘనంగా డాక్టర్ అగస్టిన్‌రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని ప్రముఖ వైద్యులు సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్‌రాజు జన్మదిన వేడుకలను శనివారం కాంబెల్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పట్టణం పుర ప్రముఖులు, వ్యాపారవేత్తలు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు, మద్రాసు వంటి పట్టణాలకు వెళ్లకుండా మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలందిస్తున్న డాక్టర్ అగస్టిన్‌రాజు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

నూతన పాలకమండలి ఉత్తర్వులను స్వామి సన్నిధిలో ఉంచుతున్న కావలి కృష్ణతేజ

గండి దేవస్థానం చైర్మన్‌గా కావలి కృష్ణతేజ

- 20న నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - వేంపల్లె/చక్రాయపేట

ప్రముఖ పుణ్యక్షేత్రంమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌గా కావలి కృష్ణతేజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు దేవదాయ శాఖ నుండి గండి దేవస్థానం నూతన పాలక మండలి ఉత్తర్వులు వచ్చాయి. ఈ నెల 20న కొత్త పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. గండి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా వేంపల్లె మండలం వీరన్నగట్టుపల్లి గ్రామానికి చెందిన రాయల్ కాపునాడు యవజన సంఘం ఉపాధ్యక్షుడు కావలి కృష్ణతేజ, సభ్యులుగా వేంపల్లెకు చెందిన శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, కొప్పల మునేశ్వరి, సుబ్బారెడ్డి గారి జయమ్మ, ముద్ది కుమారి, బుక్క లలితమ్మ, కలమల్ల సోమ కళావతి, పబ్బతి బిందు సాగర్, బోరెడ్డిగారి వెంకట రామిరెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్నారు. గతంలో కావలి కృష్ణతేజ తండ్రి విజయ్‌కుమార్ గండి దేవస్థాన చైర్మన్‌గా పని చేశారు. చైర్మన్‌గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, చక్రాయపేట మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డికి కృష్ణతేజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గండి క్షేత్రంలో జరిగే నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారానికి మండలంలోని ప్రజలు అందరూ రావాలని ఆయన పిలుపునిచ్చారు. కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల పత్రాన్ని ఆంజనేయస్వామి సన్నిధిలో ఉంచి ప్రధాన అర్చకుడు కేసరిస్వామి, ఉప ప్రధాన అర్చకుడు రాజా స్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కావలి కృష్ణతేజకు అందజేశారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, కావలి హరినాథ్, శ్రావణ్‌కుమార్, గోపి, ధనుంజయరెడ్డి, మాజీ దేవస్థాన సభ్యుడు గుర్రప్ప పాల్గొన్నారు.

విజేతగా నిలిచిన ఎన్.ఓబాయపల్లె టీం

మండల క్రికెట్ విజేతగా ఎన్.ఓబాయపల్లె టీం

ప్రజాశక్తి - చాపాడు

మండలస్థాయి క్రికెట్ పోటీలు శనివారంతో ముగిసాయి. ఎన్.ఓబాయపల్లె-వెదురూరు ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. ఎన్.ఓబాయపల్లె టీం ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొంది నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైంది. ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. అన్నవరం గ్రామానికి చెందిన గీతం ఇన్ ఫ్రా అధినేత పల్లవోలి రవీంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో 10 ఏళ్ల నుండి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసి అన్నవరంలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. పోటీలు నిర్వహించిన మూడు రోజులూ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పిజికల్ డైరెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనల్‌లో సత్తా చాటిన గాజులపేట టీం

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి క్రికెట్ పోటీలు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆట స్థలంలో రసవత్తరంగా కొనసాగినాయి. శనివారం ఫైనల్ మ్యాచ్‌లో కత్తులూరు, గాజులపేట టీంల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. 10 ఓవర్లలో గాజులపేట టీం 113 రన్స్ చేసింది. గాజులపేట టీంలోని 7వ సచివాలయం పరిధిలోని గౌతమ్ అనే వ్యక్తి అత్యధికంగా రన్స్ చేయడంతో గెలుపు దిశగా వెళ్లింది. నియోజకస్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో గాజులపేట టీం పాల్గొంటుందని అధికారులు తెలిపారు. గాజులపేట-కత్తులూరు టీంల మధ్య జరిగిన పోటీ రసవత్తరంగా జరగడంతో ఆట స్థలం ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులతో కోలాహలంగా మారింది. గెలుపొందిన టీం సభ్యులను ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించి బహుమతులు అందజేశారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పులివెందుల వాస్తవ్యులు కీ.శే.మిట్టా నారాయణ శెట్టి ధర్మపత్ని కీ.శే. ఈశ్వరమ్మ వీరి కుమారుడు కీ.శే.మల్లికార్జున శెట్టి గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళం అందజేశారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజాస్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ ఎసి అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు.

నగదు అందజేస్తున్న దాతలు